ఏడుపాయల్లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పూజలు



అమ్మవారిని దర్శించుకున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

పాపన్నపేట, సెప్టెంబర్ 28: ఏడుపాయల వన దుర్గాభవనీ మాతను రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం దర్శించుకున్నారు. ఆయన ఏడుపాయలకు చేరుకోగా ఆలయ ఈవో చంద్రశేఖర్ స్వాగతం పలికారు. రాజగోపురంలో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజాలు చేశారు. వీరికి ఆలయ ఈవో అమ్మవారి చిత్రపటాన్ని అంద జేసి, సన్మానించారు. ఆయన వెంట కమిషన్ సభ్యులు రాంబాబునాయక్, కూకటి లక్ష్మీనా రాయణ, జిల్లా శంకర్, సిబ్బంది ఉన్నారు.

గణనాథునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

శివ్వంపేట, సెప్టెంబర్ 28: వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుతు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. శివ్వంపేటలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన ఊరేగింపులో ఎమ్మెల్యే, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యుడు మన్సూర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్‌తో కలిసి పూజించారు. వారితో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ న యిమోద్దీన్, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బాసంపల్లి రామాగౌడ్, పద్మా వెంకటేశ్, నాయకులు వాకిటి హన్మంత్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, హరిశంకర్ గౌడ్, గొల్ల శ్రీశైలం యాదవ్, కృష్ణారావు, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొండల్, లక్ష్మీనర్సయ్య, శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

1న డైట్ సెట్ ధ్రువపత్రాల పరిశీలన

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 28: డైట్ సెట్-24కు ధ్రువపత్రాలను అక్టోబర్ 1న పరిశీలించనున్నట్లు ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు శనివారం ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాలతో ధ్రువపత్రాల పరిశీలనకు రాలేని వారు తమ ర్యాంక్ కార్డు, డైట్ హాల్‌టికెట్, పదో తరగతి మెమో, ఇంటర్ మెమో, టీసీ, 4 నుంచి పదో తరగతి వరకు బోనాఫైడ్ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, స్పెషల్ కేటగిరీ (ఎన్‌సీసీ, స్పోర్ట్స్, దివ్యాంగులు, సైన్యంలో పని చేసిన వారి పిల్లలు) సర్టిఫికెట్లతో ఉదయం 9 గంటల వరకు హాజరు కావాలని సూచించారు. తెలుగు మీడియంలో 50 సీట్లు, ఇంగ్లిష్ మీడియంలో 50 సీట్లు, ఉర్దూ మీడియంలో 50 సీట్లు, ప్రైవేట్ కళాశాలల్లో 300 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

డిగ్రీ కళాశాలకు పుస్తకాలు అందజేత

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 28: మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి బీఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో పోటీ పరీక్షల నిమిత్తం రూ.10 వేల విలువ జేసే పుస్తకాలను శనివారం ఉచితంగా అందజేశారు. ప్రిన్సిపాల్ హుస్సేన్, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నరేందర్‌ను అధ్యాపకులు సన్మానించారు.

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ రికవరీ

మెదక్ అర్బన్, సెప్టెంబర్ 28: మెదక్ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ వర్దిల్లి మురళి పోగొట్టుకున్న ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అదనపు ఎస్పీ మహేందర్ శనివారం అప్పగించారు. ఫోన్ కనుగొనడానికి కష్టపడిన కానిస్టేబుల్ లక్ష్మీనారాయణను అభినందించారు.

కలిసి మెలిసి సమస్యలు పరిష్కరించుకోవాలి

నర్సాపూర్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

నర్సాపూర్, సెప్టెంబర్ 28: కలిసిమెలిసి సమస్యలను పరిష్కరించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి అనిత సూచించారు. నర్సాపూర్ కోర్టులో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం నిర్వహించారు. క్షణికావేశంలో తగాదా పడి కేసుల్లో కోర్టు చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా రాజీ కుదుర్చుకోవాలని జడ్జి అనిత సూచించారు. కార్యక్రమంలో ఏపీపీ కె.శ్రీనివాస్, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ సుధాకర్, ఎస్సై లింగం, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధుశ్రీ, లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపారాణి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, న్యాయవాదులు జి.శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, రవినాయక్ పాల్గొన్నారు.

పోడ్చన్‌పల్లి పాఠశాలకు ప్రింటర్, సౌండ్ సిస్టం అందజేత

పాపన్నపేట, సెప్టెంబర్ 28: మండలంలోని పోడ్చన్‌పల్లి ప్రాథమిక పాఠశాలకు స్థానిక నాయకుడు గంగుల రజనీకాంత్ రెడ్డి ప్రింటర్ బహూకరించారు. అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు పోర్టబుల్ సౌండ్ సిస్టం బహూకరించారు. ఉపాధ్యాయులు స్రవంతి, సతీశ్‌గౌడ్, రమేశ్, కనకరెడ్డి ఉన్నారు.

దాతను సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు

ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడిగా సత్యనారాయణ

రాష్ట్ర అధ్యక్షుడితో మెదక్ జిల్లా మన ముదిరాజ్ నూతన కార్యవర్గం

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 28: ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బైండ్ల సత్యనారాయణ, తలారి సంతోష్ ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ మన మదిరాజ్ మహాసభ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాగి రాములు, శ్రీనివాస్, స్వామి, కారదర్శులుగా శివరాజ్, శ్రీనివాస్, యాదగిరి, సంయుక్త కార్యదర్శులుగా గణేశ్, కిషన్, కోశాధికారిగా గంగరాములు, అధికార ప్రతినిధిగా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యుడిగా కుమార్‌ను ఎన్నుకున్నారు.

సమాజంలో అందరూ సమానమే

- కుల వివక్ష పాటిస్తే కేసులు తప్పవు
- చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

చిన్నశంకరంపేటలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

రామాయంపేట: డి.ధర్మారంలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో

నర్సాపూర్/రామాయంపేట/నిజాంపేట/చిలిపిచెడ్/వెల్దుర్తి/రేగోడ్/చిన్నశంకరంపేట/పెద్దశంకరంపేట/శివ్వంపేట, సెప్టెంబర్ 28: సమాజంలో అందరూ సమానమేనని, అందరు కలిసిమెలిసి ఉండాలని, కుల వివక్ష పాటిస్తే చట్టపరంగా కేసులు తప్పవని పలువురు అధికారులు తెలిపారు. శనివారం పలు మండలాల్లో పౌరహక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజల ఐకమత్యానికి కులం అడ్డు కాకూడదన్నారు. కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ రెండు గ్లాసుల పద్ధతి పాటిస్తున్నారని, ఈ విధానాన్ని విడనాడాలని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం పౌరులకు హక్కులు కల్పించిందని, వాటి ప్రకారం మసలు కోవాలన్నారు. కులం పేరిట అగౌరవంగా మాట్లాడినా, కుటుంబాలను ఏ కారణం చేతనైనా వెలివేసినా తీవ్ర పరిమాణాలు ఉంటాయని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని రంగాల్లో అన్ని వర్గాల వారు తమ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించబడిన స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో ప్రతి ఒక్కరూ సమానమేనన్నారు. అందరితో సోదరభావంగా మెలగాలని సూచించారు.

రామాయంపేట: భగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

పెద్దశంకరంపేటలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



చేగుంట పాఠశాలలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మెదక్ మున్సిపాలిటీ/రామాయంపేట/ టేక్మాల్/ పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 28: విప్లవ వీరుడు భగత్‌సింగ్ 117వ జయంతి శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటాలకు విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్, బీజేపీ, ఏఐఎస్ఎఫ్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నవయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన యోధుడు అని కొనియాడారు. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. పరాయి పాలన విముక్తికై పోరాడి ఉరికంభం ఎక్కిన గొప్ప మానవతావాది అన్నారు. పలు పాఠశాలల విద్యార్థులు ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

రాజీమార్గంతో ఇరువర్గాలకు న్యాయం

బాధితుడికి అర్డరు కాపీని అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

మెదక్ అర్బన్, సెప్టెంబర్ 28: రాజీ చేసుకోవడంతో ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పీ.లక్ష్మీశారద అన్నారు. శనివారం జిల్లా న్యాయస్థానముల సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో 3034 కేసులు రాజీ చేసుకున్నారని, మొత్తం రూ.76,13,156 రికవరీ అయినట్లు ఆమె తెలిపారు. అంతకు ముందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో జిల్లా న్యాయస్థానముల సముదాయంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు పరిసరాలను వారు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్, జూనియర్ సివిల్ న్యాయమూర్తి రీటాలాల్‌చంద్, మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్‌చంద్రగౌడ్, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫజల్, న్యాయవాదులు పోచయ్య, జనార్దన్‌రెడ్డి, బాలయ్య, శ్రీనివాస్ సిరినెని, కరుణాకర్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

కామారెడ్డి డీఎంకు వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

నిజాంపేట, సెప్టెంబర్ 28: కామారెడ్డి నుంచి రాంపూర్ మీదుగా భూంపల్లి గేట్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ రాంపూర్ గ్రామస్తులు కామారెడ్డి డిపో మేనేజర్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. రాంపూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు డిపో మేనేజర్‌కు ఫోన్ చేశారని, సానుకూలంగా స్పందించి బుధవారం నుంచి కల్పిస్తామని తెలిపినట్లు గ్రామస్తులు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గ్రామస్తులు లక్ష్మణ్, భూమాగౌడ్, రాములు, తిరుపతిగౌడ్, నవనీత్ ఉన్నారు.

ఏఈవోల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

కలెక్టరేట్‌లో వినతి పత్రం సమర్పిస్తున్న ఏఈవోలు

మెదక్, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ): ఏఈవోలపై డిజిటల్ క్రాస్ సర్వే పేరుతో అదనపు భారాన్ని మోపడం సమంజసం కాదని టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానం నుంచి ఏఈవోలను మినహాయించాలని, గ్రామ వ్యవసాయ సహాయకులను నియమించాలని కోరుతూ కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలసి శనివారం వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఎండీ ఫజలుద్దీన్, ఏఈవోలు రాజశేఖర్, వినీత్, శేఖర్, ఏఈవోలు ఉన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం అవసరం

- డీపీవో యాదయ్య

కార్మికులకు దుస్తువులను పంపిణీ చేస్తున్న డీపీవో

టేక్మాల్, సెప్టెంబర్ 28: గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరమని డీపీవో యాదయ్య అన్నారు. శనివారం టేక్మాల్‌లో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సమస్యలపై చర్చించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో తలెత్తున్న సమస్యను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. మూతపడిన వాటర్ ప్లాంట్‌ను పదిరోజుల్లో తెరిపిస్తామని తెలిపారు. వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో ఎంపీవో రియాజోద్దీన్, మిషన్ భగీరథ ఏఈ సాయికృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాకేశ్, వైద్యసిబ్బంది భూదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శైలజ, ఆశవర్కర్లు, నాయకులు రమేశ్, పాపయ్య, సిద్ధయ్య, భాస్కర్, రవి, గోవిందాచారి, పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికి తీయడానికి మేళాలు

పెద్దశంకరంపేటలో ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

శివ్వంపేట: కథల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 28: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి విద్య, వైజ్ఞానిక మేళాలు దోహదపడుతాయని ఎంఈవో వెంకటేశం అన్నారు. శనివారం స్థానిక బాలుర పాఠశాలలో నిర్వహించిన మేళాను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగనాథ్‌రావు, వినోద్, తదితరులున్నారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట, సెప్టెంబర్ 28: బాలల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు బాలమేళా నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ సంతోష తెలిపారు. శివ్వంపేట అంగన్‌వాడీలో బాలమేళా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, నవీన, పంచాయతీ కార్యదర్శి రమాదేవి పాల్గొన్నారు.

రేషనలైజేషన్ ఉత్తర్వులను సవరించాలి

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 28: అశాస్త్రీయమైన సర్దుబాటు జీవో 25ను సవరించాలని, ఎస్జీటీలను రిలీవ్ చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శనలు చేపట్టారు. అనంతరం కలెక్టర్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. నిరసనలో ఉపాధ్యాయ సంఘాల నేతలు సంగయ్య, యాదగిరి, భీమ్లానాయక్, హీరాలాల్, సీతాలింగ్, షాకీర్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, సెప్టెంబర్ 28: ఉపాధ్యాయుల సర్దుబాటుపై ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 25ను సవరించాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి జాక్టో చైర్మన్ రాజగోపాల్‌గౌడ్ పేర్కొన్నారు. 11 నుంచి 60 మంది విద్యార్థులకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు బోధించడం అంటే విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడమేన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 28: యువత అన్ని రంగాల్లో రాణించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజనోత్సవాలను ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలన్నారు, ఆటపాటలు మానసిక, వ్యక్తిగత ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. యువతీ యువకుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతిభ కభర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి దామోదర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

రెండేండ్ల గుర్తుతెలియని బాలుడు లభ్యం

చేగుంట, సెప్టెంబర్ 28: రెండు సంవత్సరాల గుర్తు తెలియని బాలుడిని చేగుంట పోలీసులు వడియారం రైల్వే స్టేషన్‌లో గుర్తుంచారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వడియారం రైల్వే స్టేషన్‌లో గర్తు తెలియని బాలుడు ఒంటరిగా ఉండడంతో స్థానికుల పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాలుడికి సంబంధించిన వ్యక్తులు ఎవరూ లేక పోవడంతో శనివారం మెదక్‌లోని చైల్డ్ వెల్ఫేర్ డిస్ట్రిక్ట్ ప్రొటెక్షన్ కార్యాలయానికి పంపించారు. బాలుడికి సంబంధించిన ఆచూకీ తెలిసినచో చేగుంట ఎస్ఐ ఫోన్ నంబర్‌కు 8712657936కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలి

- జడ్పీ సీఈవో ఎల్లయ్య

వాటర్‌మెన్‌కు ధ్రువపత్రాన్ని అందజేస్తున్న జడ్పీ సీఈవో ఎల్లయ్య

మెదక్‌రూరల్, సెప్టెంబర్ 28: వాటర్ వర్కర్లు నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని జడ్పీ సీఈవో ఎల్లయ్య అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో వాటర్ వర్కర్స్ శిక్షణ ముంగింపు సమావేశం నిర్వహించారు. నాలుగు రోజుల నుంచి శిక్షణ పొందిన వాటర్ వర్కర్స్ అభిప్రాయలను తెలుసుకున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణలో తాగునీటి వ్యవస్థ, హ్యాండ్ పంపులు, వాటర్ క్వాలిటీ, పంపుసెట్ల రిపేర్లు గురించి నిర్వహించిన శిక్షణ వాటర్‌మెన్‌లకు ఉపయోగపడుతుందని అన్నారు. రోజు సరఫరా చేసే సమయంలో ఏవైన ఇబ్బందులుంటే ఎలా పరిష్కరించుకోవాలనే దానిపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అవగాహన కల్పించారు. శిక్షణలో పాల్గొన్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సంపత్, డీఈఈ పల్లవి, మెదక్ ఏఈ రాజు, ఎంపీడీవో రఘు తదితరులు ఉన్నారు.

చినజీయర్ స్వామికి ఆహ్వానం

రామాయంపేట, సెప్టెంబర్ 28: రామాయంపేటలో జనవరి-25న నిర్వహించే వేంకటేశ్వర స్వామి వార్షికోత్సవానికి రావాలని చిన జీయర్ స్వామికి ఆహ్వాన పత్రికను నిర్వాహకులు శనివారం అందజేశారు. స్వామిని కలిసిన వారిలో రామాయంపేట పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, సరాఫ్ యాదగిరి, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీపతి, కొవ్వూరి లక్ష్మణ్, నవాత్ కిరణ్, కొత్త శ్రీనివాస్, క్యాసం సంతోష్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పన

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 28: ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మిస్తామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామన్నారు. మెదక్ నియోజకవర్గంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 61 మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. రూ.2 కోట్ల 83 లక్షల 50 వేల వ్యయంతో మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

కలెక్టరేట్ క్యాంటీన్‌లో పురుగుల అన్నం

మెదక్, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ): డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మెదక్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన క్యాంటీన్‌లో పురుగుల అన్నం పెడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కలెక్టరేట్‌లో రోజూ వివిధ పనుల నిమిత్తం వందలాది మంది వస్తుంటారు. కలెక్టరేట్‌లో సుమారుగా 50 శాఖలు ఉన్నాయి. ఆయా శాఖల్లోని అధికారులు, సిబ్బంది కూడా మధ్యాహ్నం క్యాంటీన్‌లోనే భోజనం చేస్తుంటారు. క్యాంటీన్‌లో నాణ్యమైన భోజనం పెట్టడంలేదని వారంతా ఆరోపిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని ఉద్యోగులు, ప్రజలు, పాత్రికేయులు క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న సమయంలో అన్నంలో పురుగులు దర్శనమిచ్చాయి. దీంతో వారంతా భోజనాన్ని వదిలేశారు. ఈ విషయంలో క్యాంటీన్ నిర్వాహకులను అడుగగా తాము భోజనం ఇలాగే పెడుతామని, ఇష్టం ఉంటే తినండి లేక పోతే పోవాలని సమాధానమిచ్చారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్పందించి క్యాంటీన్‌లో నాణ్యమైన భోజనం అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

రేపు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 28: మెదక్ మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జానకిరామ్‌సాగర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ధరణి ఆపరేటర్లకు జీతాలివ్వాలని వినతి

వినతిపత్రం అందిస్తున్న ఆపరేటర్ రమ్య

రామాయంపేట, సెప్టెంబర్ 28: ధరణి ఆపరేటర్లుగా తహసీల్ కార్యాలయంలో పని చేస్తున్న తమకు ఏడు నెలలుగా వేతనాలు రావడం లేదని ఆపరేటర్ రమ్య తెలిపారు. శనివారం తహసీల్దార్ రజినీకుమారికి వినతి పత్రం అందజేశారు. ఏడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. తహసీల్దార్ల జిల్లా సమావేశంలో తమ జీతాల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

'అతిథి అధ్యాపక నియామకంలో అన్యాయం'

మెదక్, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ): అతిథి అధ్యాపకుల నియామకంలో అన్యాయం జరిగిందని హవేళీఘనపూర్ మండలం సర్దన గ్రామానికి చెందిన కంచన్‌పల్లి భిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. ఎం.ఏ తెలుగు, టీఎస్ సెట్ అర్హతతో మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తు చేసుకున్నానని, కళాశాలలో నిర్వహించిన డెమో తరగతి, ఇంటర్వ్యూలో ఉత్తమ ప్రతిభ కనబరిచినా తనకు అన్యాయం చేశారని ఆరోపించారు. తనకు కాకుండా నాన్ లోకల్ అయిన ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి చెందిన వ్యక్తిని ఎంపిక చేశారని వాపోయారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం ఇచ్చానని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580.
NT-332617

WANTED PLOTS
★ హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మూంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

BUSINESS OFFER
★ మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల